క్లుప్తంగా

వస్తాకొండూర్‌లో ఉచిత వైద్యశిబిరం

గుండాల: మండలంలోని వస్తాకొండూర్ గ్రామంలో ఆర్ఎంపీ యాట రాజు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన 100 మందికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరం ఉన్న వారికి కంటి అద్దాలు అందజేశారు.

ముస్లింలకు నిత్యావసర సరుకుల పంపిణీ



ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ర్యాకల శ్రీనివాస్

భువనగిరి: మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో ఆర్ఎస్‌కే ఫౌండేషన్ అధినేత, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు జనగాం పాండు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, మాజీ జెడ్పీటీసీలు బీరు మల్లయ్య, సుధాకర్, మాజీ ఎంపీపీలు, కేశవపట్నం రమేష్, లక్ష్మీనారాయణ, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బత్తిని రాజుకు డాక్టరేట్



డాక్టరేట్ పట్టా అందుకుంటున్న రాజుగౌడ్

మోత్కూరు: మోత్కూరు మండలం పనకబండ గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు బత్తిని రాజు గౌడ్ సేవలను గుర్తించి తమిళనాడు పట్టణంలోని పాండిచ్చేరి అంతర్జాతీయ పీస్ విశ్వ విద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఆదివారం విశ్వ విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.చల్లాద్రి, వైస్ చాన్స్‌లర్ ఎ.ప్రబోద్‌రాజేంద్రన్, చీఫ్ డైరెక్టర్ సౌత్ ఇండియా యూఎన్ఐపీఏసీ డాక్టర్ లక్ష్మీకాంత్, డైరెక్టర్ వల్లపూడి వెంకటరత్నం చేతుల మీదుగా రాజు గౌడ్ డాక్టరేట్ అందుకున్నారు.

స్నేహితుడికి రూ.1.10లక్షల చేయూత



గణేష్‌కుమార్‌కు ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

చౌటుప్పల్: ఇటీవల అనారోగ్యానికి గురైన చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన గోశిక గణేష్‌కుమార్‌కు ఆయన చిన్ననాటి స్నేహితులు చేయూతనిచ్చారు. వారు సమకూర్చిన రూ.లక్ష10వేలు ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి అందజేశారు. వారిలో వరగంటి శ్రీనివాస్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, దేప రాజు, గోశిక భాస్కర్, బడుగు రవికుమార్, కోణం శ్రీనివాస్, గట్టు వినోద్, బోయపల్లి కరుణాకర్ రెడ్డి, కొలను కృష్ణారెడ్డి, కంచర్ల వెంకట్‌రెడ్డి, గంజి కృష్ణ, కంచరకుంట్ల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, తడకమల్ల శివకుమార్, గోశిక బాలనర్సింహ తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని ఇందిరానగర్‌కు చెందిన రాగటి ఆదినారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతడి స్నేహితులైన ఆత్మకూరు(ఎం) జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2000–2001లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు రూ.70వేల ఆర్థికసాయాన్ని ఆదివారం స్థానికంగా అందజేశారు. కార్యక్రమంలో చెరుకు వెంకటేశ్వర్లు, రాగటి సత్యనారాయణ, ఎలగందుల శ్రీనువాస్, ఎద్దు మత్స్యగిరి, యాస రవి, మురారిశెట్టి వెంకటేశ్వర్లు, పొన్నబోయిన మహేష్, కుర్రెముల ప్రసాద్, బూడిద రాజు, స్వామి, నాగరాజు పాల్గొన్నారు.

చిక్కితే తుక్కే..!

- పోలీస్‌స్టేషన్లలో తుప్పుపడుతున్న వాహనాలు
- ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ పాడవుతున్న వైనం
- భువనగిరి పోలీస్‌స్టేషన్‌లో మూలన పడేసిన 500పైగా వాహనాలు



భువనగిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో తుప్పు పట్టిన వాహనాలు

భువనగిరిటౌన్: వాహనాలు పోలీసులకు పట్టుబడి స్టేషన్‌కు చేరితే ఏళ్ల తరబడి తుప్పు పట్టి తుక్కు కావాల్సిందే. ప్రమాదాలకు గురైన వాహనాలు, వివిధ శాఖల తనిఖీల్లో పట్టుబడిన వాహనాలను సమీప పోలీస్ స్టేషన్లకు తరలించడం పరిపాటి. ఆ వాహనాలను ఎలా విడిపించుకోవాలో తెలియని యజమానులు కొందరైతే, తమ వాహనాలు ఎక్కడున్నాయో తెలియని వారు మరికొందరు. భువనగిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సుమారు 500పైగా వాహనాలు మూలకు పడేసి ఉన్నాయి. ప్రమాదవశాత్తు లేదా ఇతర కారణాలతో సీజ్ చేసి పోలీస్ స్టేషన్లకు తీసుకువచ్చిన వాహనాలను రెవెన్యూ అధికారుల సమక్షంలో పంచనామా చేసి, ఆరు నెలలకు ఒకసారి బహిరంగ వేలం ద్వారా అమ్మేయాలి. పోలీస్ శాఖ ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో వందలాది వాహనాలు స్టేషన్ ఆవరణలోనే మగ్గుతున్నాయి. జరిమానాలను కట్టి తీసుకెళ్లని వాహనాలను అయినా గుర్తించి వేలం ద్వారా విక్రయిస్తే ప్రభుత్వానికైనా కొంత ఆదాయం వచ్చేది. ఇప్పటికైనా పోలీసు అధికారులు ఇలాంటి వాహనాలను వేలం వేసే దిశగా చర్యలు తీసుకోవాలని పలువురు పేర్కొంటున్నారు.

ఇలా ఉండిపోతున్నాయి..

వాహనం చోరీకి గురైందని యజమాని ఫిర్యాదు చేస్తారు. కొంత కాలం తర్వాత వారు చిరునామా మారితే వాహనం స్వాధీనం కాదు. వాహన పత్రాలు లేకున్నా, వేరొకరి పేరిట రిజిస్ట్రేషన్ ఉన్నా రిజిస్ట్రేషన్ ఖర్చు ఎక్కువ అయ్యే సందర్భాల్లో పట్టించుకోవడం లేదు. తనిఖీ సమయంలో సీజ్ చేసిన వాహనాలు ఎలా విడిపించుకోవాలో తెలియక కొందరు వాటిని వదిలివేస్తున్నారు. చిన్న చిన్న ప్రమాదాలు జరిగినప్పుడు సెంటిమెంట్‌తో కొందరు, కోర్టుల చుట్టూ తిరిగే సమయంలేక మరికొందరు తిరిగి తీసుకోవడం లేదు. దొంగల నుంచి స్వాధీనం చేసుకున్న వాహనాలు గుర్తించలేని విధంగా ఉండడంతో అవి స్టేషన్లలోనే ఉండిపోతున్నాయి

మాయమవుతున్న విడిభాగాలు

పోలీస్‌స్టేషన్లకు వచ్చిన వాహనాల్లోని విడిభాగాలు మాయమవుతున్నాయి. స్టేషన్ల ఆవరణకు దూరంగా వాహనాలను పార్క్ చేస్తుండడంతో కొంతమంది రాత్రివేళలో విడి భాగాలను తీసుకెళ్లిపోతున్నారు. మిగతా భాగాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి.

గౌడ భవనం నిర్మించాలి



మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

భువనగిరి: జిల్లా కేంద్రంలో గౌడ సంఘం భవనం నిర్మించాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ కోరారు. ఆదివారం భువనగిరి పట్టణంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ పనుల దృష్ట్యా జిల్లా ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి వచ్చే గీత కార్మికులకు సొంత గౌడ్ సంఘం భవనం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా కేంద్రంలో 1000 గజాల స్థలాన్ని కేటాయించి గౌడ సంఘం భవనం నిర్మించాలన్నారు. త్వరలోనే తెలంగాణ గౌడ్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యేతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి రమేష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు చిగురుపల్లి సోమయ్యగౌడ్, కోశాధికారి పుట్ట రవికుమార్‌గౌడ్, సహాయ కార్యదర్శి కట్కూరి నరేష్‌గౌడ్, మాజీసర్పంచ్, మండల అధ్యక్షుడు నాగెళ్లి సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణగిరీశుడికి తిరువీధి సేవ



తిరువీధి సేవలో పాల్గొన్న భక్తులు

భువనగిరి : పట్టణ శివారులోని స్వర్ణగిరి క్షేత్రంలో ఆదివారం శ్రీ వెంకటేశ్వరస్వామి తిరువీధి సేవ వైభవంగా నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. సాయంత్రం స్వామివారికి మంగళహారతులు సమర్పించారు.అంతకుముందు సుప్రభాత సేవ, నిత్యకల్యాణం నిర్వహించారు.

అద్దంకి దయాకర్‌కు సన్మానం

వలిగొండ: ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన అద్దంకి దయాకర్‌ను ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మాల మహానాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్ రావు, జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు పవన్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న వారినే గెలిపించాలి



పాటిమట్లలో మాట్లాడుతున్న జహంగీర్

మోత్కూరు: ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న వారినే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా చైతన్య కళాయాత్ర ఆదివారం మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామానికి చేరుకున్న సందర్భంగా గ్రామ కూడలిలో కురుమేటి యాదయ్య అధ్యక్షతన సభ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మద్దెపురం రాజు, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వనం శాంతికుమార్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ప్రజా నాట్య మండలి రాష్ట్ర నాయకులు అవ్వారు గోవర్దన్, జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, రజక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్, నాయకులు రాచకొండ కనకయ్య, మెతుకు సాయిలు పాల్గొన్నారు.

కబ్జాలు, వసూళ్లకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులు



మాట్లాడుతున్న బీజేపీ పట్టణ అధ్యక్షుడు ప్రవీణ్

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట కాంగ్రెస్ నాయకులు కబ్జాలు, వసూళ్లకు పాల్పడుతున్నారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆరోపించారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదాద్రి అభివృద్ధిలో భాగంగా ఇళ్లు కోల్పోయిన వారికి అంజనీపురి కాలనీలో ప్లాట్లు కేటాయిస్తే, వాటిని కాంగ్రెస్ నాయకులు కబ్జా చేస్తున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఈ అక్రమాలపై ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి జిల్లా భానుచందర్, బందారపు మల్లేష్ గౌడ్, నందోజి నరేష్, సుడిగు రాజిరెడ్డి, బుచ్చిబాబు, రంగ సత్యం, బెలిదె అశోక్, జవహర్, వీరేష్, కర్ణ, నవీన్, దేవేందర్, నరేష్, అజయ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఎండిన వరి పంటల పరిశీలన



ఎండిన వరి పంటను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి: ఎండిన వరి పంటకు ఎకరానికి రూ. 30వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాటలో భాగంగా ఆదివారం భువనగిరి మండలంలోని నందనం గ్రామ పరిధి సింగిరెడ్డిగూడెంలో ఎండిన వరి పంటలను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యుడు ఏదునూరి మల్లేశం, సురుపంగ ప్రకాష్, మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, గ్రామ శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్ధిరాజు, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కారు ఢీకొని ఒకరికి గాయాలు

మోటకొండూర్: ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొట్టడంతో వ్యక్తి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామపరిధిలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం.. చాడ గ్రామానికి చెందిన చొప్పరి లింగయ్య బైక్‌పై ముత్తిరెడ్డిగూడెం నుంచి చాడకు తిరిగి వస్తున్న క్రమంలో రాయిగిరి నుంచి మోత్కూర్‌కు వైపునకు వెళ్తున్న కారు ఢీ కొట్టింది. దీంతో లింగయ్యకు గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉండగా.. ముత్తిరెడ్డిగూడెం దాటిన తరువాత కారు రోడ్డు పక్కన పల్టీకొట్టింది. అందులోని వ్యక్తికి స్వల్పగాయాలయ్యాయి.

గడ్డిలోడు దగ్ధం

మోత్కూరు: ట్రాక్టర్‌కు విద్యుత్ వైర్లు అంటుకొని గడ్డి పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటన మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బిల్లపాటి ఆనందం దగ్గర ఆత్మకూరు(ఎం) మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన నోముల సిద్దారెడ్డి సుమారు 50 వేల గడ్డి కొనుగోలు చేసి ట్రాక్టర్‌లో తరలిస్తున్నాడు. ముశిపట్ల గ్రామంలో మూలమలుపు వద్ద కరెంటు తీగలు ట్రాక్టర్‌పై ఉన్న గడ్డికి తగిలి మంటలు అంటుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలు అదుపులోకి తెచ్చారు.

అక్రమంగా తరలిస్తున్న ఆవుల పట్టివేత

చౌటుప్పల్ రూరల్: అక్రమంగా కబేళాకు తరలిస్తున్న ఆవులను చౌటుప్పల్ పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. మునగాల మండలం ఆకుపాముల గ్రామానికి చెందిన రాం శెట్టి రవికుమార్ కోదాడ సంతలో రెండు ఆవులు, నాలుగు ఎడ్లను కొనుగోలు చేసి హైదరాబాద్‌లోని బహదూర్పూర్ కబేళాకు తరలిస్తున్నాడు. చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామ పరిధిలో పోలీసుల తనిఖీల్లో ఈ వాహనాన్ని పట్టుకున్నారు. ఆవులను తరలిస్తున్న రవికుమార్ పై కేసు నమదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మధ కుమార్ తెలిపారు

వన్ నేషన్ వన్ ఎలక్షన్‌తో దేశానికి మేలు

భువనగిరి: వన్ నేషన్– వన్ ఎలక్షన్‌తో దేశానికి మేలు జరుగుతుందని వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కో కన్వీనర్ తిరుమల్‌రెడ్డి అన్నారు. ఆదివారం భువనగిరి మండలంలోని హన్మాపురం గ్రామంలో మండల కన్వీనర్ వడ్డబోయిన వెంకటేష్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు చీర్క సురేష్‌రెడ్డి, కో కన్వీనర్ నల్లమాస శేఖర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మూటూరి అనిల్ పాల్గొన్నారు.

జమిలి ఎన్నికలతో అభివృద్ధి వేగవంతం

మోటకొండూర్: జమిలి ఎన్నికలతో అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మోటకొండూర్ మండల కేంద్రంలో జమిలి ఎన్నికల అభిప్రాయ సేకరణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమిలి ఎన్నికలతో దేశానికి జరిగే మేలును, ప్రజల్లో ఉన్న అపోహలను వివరించాలని పార్టీ శ్రేణులకు తెలిపారు. కార్యక్రమంలో పల్లా జితేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, చిర్ర రవీందర్, జోరుక ఎల్లేష్ పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

బీబీనగర్: మండల కేంద్రంలోని వీజీపీ వెంచర్‌లో పార్క్ స్థలాన్ని విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. సీపీఎం పోరుబాటలో భాగంగా ఆదివారం బీబీనగర్‌లోని వెంచర్‌ను పరిశీలించారు. 402, 403, 395, 396 సర్వే నంబర్లలో 40ఎకరాల్లో వెంచర్ చేశారని, ఇందులో 4ఎకరాలను గ్రామ పంచాయతీ పార్క్ స్థలానికి కేటాయించారన్నారు. ఈ స్థలాన్ని కొందరు ప్లాట్లుగా చేసి విక్రయించారని తెలిపారు.

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌కు నివాళి



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

చౌటుప్పల్: భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రంగారెడ్డి స్మారక భవనంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను ఎక్కడికక్కడ ప్రశ్నించాలన్నారు. అంతకు ముందు భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ విజయ్‌మోహన్, ఎస్ఐ యాదగిరి, డీవైఎఫ్వై జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, నాయకులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్: భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవుల వర్ధంతి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయ ఆవరణలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు పేరబోయిన మహేందర్, వస్తువుల అభిలాష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, నాయకులు దాసరి లక్ష్మయ్య, యువజన విద్యార్థి నాయకులు పల్లెపాటి వంశీ, పుల్లూరు సురేష్ తేజ, ముదిగొండ ఠాగూర్, అంకం నగేష్, అనంతుల నరసింహ, అర్జున్, ఎర్నోస్ పాల్, మనోహర్, సాయి, కిరణ్, లక్ష్మణ్, తోటకూర శేఖర్, కంబాల రాజు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: యువత డ్రగ్స్, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని సీపీఐ జిల్లా కారదర్శి గోదా శ్రీరాములు అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయం ఆవరణలో ఐఐవైఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, పెంటయ్య, గోరేటి రాములు, గోపగాని రాజు, బంగారు, నరసింహ, శ్రీను, శేఖర్, అరవింద్, రాజు, సత్యం, సంగి తదితరులు పాల్గొన్నారు.

కాచారం గ్రామంలో..

మండలంలోని కాచారం గ్రామంలో భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో సుంచు దేవయ్య, మాజీ సర్పంచ్ కొండం అరుణ, అశోక్ రెడ్డి, ఎడ్ల సుగుణ రాంరెడ్డి, బేజాడి కుమార్, పెంటారెడ్డి, రామకృష్ణయ్య, మల్లయ్య, బాబు, ఉపేందర్ రెడ్డి, సిద్దులు శ్రీనివాస్ తదితరులున్నారు.

మోత్కూరు: భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు వర్ధంతిని ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో సీపీఐ, సీపీఎం, యువజన సమాఖ్యల ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటాలకు నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు ఆశయాలను యువత సాధించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు జయరాములు, రాచకొండ రాములమ్మ, సత్యనారాయణ, మెతుకు అంజయ్య, లోడె యాదమ్మ, గుండు లక్ష్మి, వేముల భిక్షం, నిమ్మల యాదయ్య, బుర్ర శ్రీను, సీపీఐ జిల్లా నాయకులు చిప్పలపల్లి ప్రశాంత్, యానాల దామోదర్‌రెడ్డి, మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, చాపల అంజయ్య, గౌలుసుల యాదగిరి, పోచం కన్నయ్య, అన్నెపు కిష్టయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్: భగత్‌సింగ్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి, అధ్యక్షుడు కాసుల నరేష్, విద్యాసాగర్ అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని బాలుర గిరిజన వసతి గృహంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సాయి కుమార్, శ్రీనాథ్, కుమార్, మహేష్, రామ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో, కప్రాయపల్లిలో సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు, సీపీఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, గ్రామ శాఖ కార్యదర్శి ఎండీ ముజ్జు, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎండీ నయీం, నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలంలోని రెడ్డిబాయి, మందోళ్లగూడెం, చిన్నకొండూర్, జైకేసారం, పంతంగి గ్రామాల్లో ఆదివారం భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి, నాయకులు కొండె శ్రీశైలం, రాఘవరెడ్డి, మధు, భగత్‌సింగ్ యూత్ సభ్యులు నందగిరి నరేష్, చంద్రశేఖర్, సచిన్, సాయితేజ, శివాజీ, మదన్ పాల్గొన్నారు.

వలిగొండ: మండలంలోని కేర్చుపల్లిలో సీపీఎం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో సిర్పంగి స్వామి, కవిడే సురేష్, ధ్యానబోయిన యాదగిరి, సుద్దాల సాయి కుమార్, ఎల్లంకి మహేష్, కందాడి సత్తిరెడ్డి, లోడే మల్లేశం పాల్గొన్నారు.

మోటకొండూర్: భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం మోటకొండూర్ మండల కేంద్రంలో సీపీఐ నాయకులు నివాళులర్పించారు. పార్టీ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, బీరకాయల మధు, వట్టిపాముల సునీల్, గడ్డం శ్రీను, ఎత్తరి యాదగిరి, మర్రికుక్కల మహేష్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురంలో ఆదివారం నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు. అదే విధంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్లగొండ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నేతాజీ యువజన సమాఖ్య వ్యవస్థాపక సభ్యులు రుద్ర రాములు, దేశిడి నరేందర్ రెడ్డి, నేతాజీ యువజన సమాఖ్య కన్వీనర్ పందుల కార్తీక్ గౌడ్, కో కన్వీనర్లు, సభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులున్నారు.

బొమ్మలరామారం: భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం బొమ్మలరామారం మండల కేంద్రంలో భగత్ సింగ్‌తో పాటు రాజ్ గురు, సుఖ్ దేవ్ చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్, మైలారం జంగయ్య, లవుడ్యా బుజ్జి, ఆనంద్, రెడ్యా నాయక్ పాల్గొన్నారు.



భువనగిరిటౌన్: నివాళులర్పిస్తున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు



యాదగిరిగుట్టలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు



సంస్థాన్ నారాయణపురంలో భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ముస్లింలకు ఇఫ్తార్ విందు

ఆలేరురూరల్: ఆలేరులోని వైఎస్ఎన్ గార్డెన్‌లో ఆదివారం ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఆర్టీఏ కృష్ణారెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య, ఎజాజ్, జౌనుద్దీన్ కట్టిగొమ్ముల సాగర్‌రెడ్డి, తహసీల్దార్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక

యాదగిరిగుట్ట రూరల్: ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట మండలంలోని మాసాయిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, కొండల్ రెడ్డి, వాకిటి కిష్టయ్య, యాకుబ్, మజిద్ కమిటీ అధ్యక్షులు ఎండీ యాకుబ్ షబోదిన్ ఖలీల్, మజ్జుబాబా షేక్ ఇమామ్, బోలు అన్వర్ పాల్గొన్నారు.

మైసమ్మ తల్లికి బోనాలు

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని ఇంద్రియాల గ్రామంలోని శ్రీ సంకెళ్ల మైసమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్ తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

షామీర్‌పేట్ చెరువును రిజర్వాయర్‌గా మార్చాలి

బొమ్మలరామారం: షామీర్‌పేట్ చెరువును రిజర్వాయర్‌గా మార్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. ఆదివారం బొమ్మలరామారం మండల కేంద్రంలో అఖిల పక్ష నాయకులతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. షామీర్‌పేట్ చెరువును రిజర్వాయర్‌గా మారిస్తే మండల ప్రజలకు సాగు, తాగు నీరు అందడంతో పాటు భూగర్భ జలమట్టం గణనీయంగా పెరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోలగొని వెంకటేష్ గౌడ్, సుర్వి వెంకటేష్ గౌడ్, దాసరి జంగారెడ్డి, ర్యాకల శ్రీశైలం, అన్నెమైన వెంకటేష్ గౌడ్, బుడుమ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

భువనగిరి, బీబీనగర్, భూదాన్‌పోచంపల్లి: భువనగిరి మండలంలోని కూనూరు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 1999–200 బ్యాచ్‌కు చెందిన 7వ తరగతి విద్యార్థులు ఆదివారం స్థానిక జీపీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అదేవిధంగా బీబీనగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 1995–96 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు అన్నంపట్ల పరిధిలోని మండువ హోమ్స్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. భూదాన్‌పోచంపల్లి మండలంలోని భీమనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 2000–01 బ్యాచ్‌కు చెందిన ఐదో తరగతి విద్యార్థులు స్థానికంగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు.



కూనూరు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు



బీబీనగర్: ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రజక వృత్తిదారులకు రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి

ఆత్మకూరు(ఎం): రజక వృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు పల్లెర్లలో సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో రజకుల సంక్షేమానికి అనేక హామీలు ఇచ్చిందని, వాటిని అమలు చేసి రజకుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎలిమినేటి నగేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎలిమినేటి మురళీ కృష్ణ, నాయకులు పైళ్ల ప్రశాంత్, వెలిమెకన్నె సత్యనారాయణ, ఎలిమినేటి వెంకటేష్, పోతుగంటి ఉప్పలయ్య, ప్రశాంత్, శ్రీను, రాములు, సురేష్, పవన్ పాల్గొన్నారు.